TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 192 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.06.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

రిపోర్టర్లు కావలెను

TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఇంకెందుకు ఆలస్యం

9849973404, 6304156955

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# బీజేపీ, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం

కరీంనగర్ . / చొప్పదండి.అమృత్ తెలంగాణ: "మున్సిపల్ ఎన్నికల్లో మా పార్టీ కార్యకర్తలు బీజేపీని ఒక్క సీటు కూడా గెలవనీయరు. 12 ఏండ్ల కిందట మోడీ మహబూబ్‌నగర్ వచ్చినప్పుడు పాలమూరు కు జాతీయ హొదా కల్పిస్తానని చెప్పారు.. ఇప్పుడు బీజేపీ నూతన అధ్యక్షులు, కేంద్ర మంత్రులు, ఎంపీలు మహబూబ్‌నగర్ సభకు హాజరయ్యారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టుకూ నిధులు కేటాయించ లేదు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఎవరేం చేశారో తేలుద్దాం రండి.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాసి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతోంది.. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి మరీ బీజేపీని గెలిపించింది.. ఈ రెండు పార్టీల మధ్య ఉన్నది ఫెవికాల్ బంధం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు.

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గుమ్లాపూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన గురువారం నిర్వహించిన 'ప్రజాపాలన-ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని స్వయంగా ప్రధాని మోడీయే విమర్శించారని, మరి విచారణ జరపడానికి ఎందుకు వెనకాడుతున్నారని అన్నారు. ఆయనను అరెస్టు చేసే దమ్ము బీజేపీ ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. 'అసెంబ్లీలో తీర్మానం చేసి పంపినా ఆరు నెలలుగా సీబీఐ విచారణ ఎందుకు చేపట్టడం లేదని..? ఫార్ములా-ఈ రేసు కేసులో ఐఏఎస్ అధికారులపై విచారణకు అనుమతి కోరితే కేంద్రం నుంచి స్పందన లేదని విమర్శించారు. దీన్ని బట్టే బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయం తేటతెల్లమవుతోందన్నారు. కేంద్ర

మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డికి ధైర్యముంటే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకురావాలని సవాల్ విసిరారు.

జంట నగరాలుగా వరంగల్-కరీంనగర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై సీఎం స్పష్టమైన హామీలిచ్చారు. కరీంనగర్ నగరాభివృద్ధి కోసం ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామన్నారు. వరంగల్, కరీంనగర్ నగరాలను జంట నగరాలుగా అభివృద్ధి చేస్తామని, ఈ రెండు నగరాల మధ్య డంప్ యార్డు ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తామని చెప్పారు. 2027లో రాబోయే గోదావరి పుష్కరాల నాటికి బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. నాలుగు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామన్నారు. ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తామని ప్రకటించారు.

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

కరీంనగర్ గడ్డపై బీజేపీ, బీఆర్ఎస్ ఆటలు సాగనివ్వబోమని సీఎం హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాకుండా కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడాలని పిలుపునిచ్చారు. 'బండి సంజయ్ ఎంపీగా గెలిచి కరీంనగర్



మున్సిపాలిటీకి రూపాయి అయినా తెచ్చారా?, కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. పేదోళ్ల దేవుడైన సమ్మక్క-సారలమ్మను దర్శించుకోవడానికి కూడా వారికి నామోషీ.. ఇలాంటి నాయకులకు గుణపాఠం చెప్పాలి' అని సీఎం కోరారు.

మరో ఎనిమిదేండ్లు అధికారంలో ఉండేది తమ ప్రభుత్వమేనని, రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుపుతామని అన్నారు. సభకు ముందు రామడుగులో రూ.45.15కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, గంగాధర మండలం మధురానగర్‌లో రూ.5కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ఆయన సభా ప్రాంగణం వద్దనే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, సంజయ్, విజయరమణారావు, మక్కాన్ సింగ్ ఠాగూర్ పాల్గొన్నారు.

70 వేల ఉద్యోగాల భర్తీ.. ఎల్బీ స్టేడియంలో లెక్క తేలుద్దాం!

'రెండేండ్లలో ఏం చేశారని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు.. మేం ఏం చేశామో చెబితే మీ గుండెలు పగులుతాయి' అంటూ విపక్షాలనుద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. రెండేండ్లలో నిరుద్యోగుల కోసం 70వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, దమ్ముంటే ఎల్బీ స్టేడియానికి రావాలని, ఒక్కొక్కరి తలలు లెక్కపెడదామని సవాల్ చేశారు. వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు.

వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు. 'వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం అంటే.. మేము రైతులు పండించిన ప్రతి గింజనూ బోనస్ ఇచ్చి కొంటున్నాం. 25లక్షలా 35వేల మంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. 9రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రెండేండ్లలో రైతుల కోసమే లక్ష కోట్లు ఖర్చు చేశాం. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం' అని వివరించారు.

## ఏప్రిల్ లేదా మేలో రాష్ట్రంలో సర్




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో ప్రత్యేక సుదీర్ఘ సవరణ 'సర్' కొనసాగుతున్నదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి సుదర్శన్‌రెడ్డి చెప్పారు. ఏప్రిల్ లేదా మేలో తెలంగాణ సహా మిగతా రాష్ట్రాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశముందని వివరించారు. సర్ ను దృష్టిలో ఉంచుకుని అంతకు ముందే బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ)ను నియమించాలని రాజకీయ పార్టీలకు సూచించారు. గురువారం హైదరాబాద్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో బలమైన సమన్వయం ఈ ప్రక్రియకు కీలకమని స్పష్టం చేశారు. బీఎల్ఏలను సాధ్యమైనంతవరకు ఆయా పోలింగ్ స్టేషన్‌ల పరిధిలోని స్థానికుల నుంచే ఎంపిక చేయాలనీ, వారు బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఓటర్ల జాబితా సవరణ సమయంలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమస్యల పరిష్కారం కోసం ప్రతి పోలింగ్ బూత్‌కు కనీసం ఒక బీఎల్ఏ తప్పనిసరిగా ఉండాలన్నారు. సర్ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత సమయం పరిమితంగా ఉండటంతో రాష్ట్రంలో ముందస్తు సన్నాహక పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ సన్నాహక చర్యల్లో భాగంగా 2025 ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను 2002 సర్‌లో నమోదైన ఓటర్లతో అనుసంధానించేలా టేబుల్‌టాప్ మ్యాపింగ్ చేపట్టామని అన్నారు. అనంతరం ఫీల్డ్ స్థాయి మ్యాపింగ్ కొనసాగుతుందనీ, పట్టణ ప్రాంతాల్లో నివాసాలను గుర్తించి ధృవీకరించేందుకు బీఎల్ఓలు ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్నారని చెప్పారు. సర్ సమయంలో ప్రతి పోలింగ్ ప్రాంతాన్ని బీఎల్ఓలు మూడు నుంచి నాలుగు సార్లు సందర్శిస్తారని వివరించారు. మొదటి సందర్శనలో ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని అన్నారు.

తదుపరి సందర్శనల్లో ముందుగా అందుబాటులో లేని కుటుంబాలను కవర్ చేస్తారని చెప్పారు. సన్నాహక దశలో మ్యాపింగ్ కాకపోయిన ఓటర్లు కూడా సర్ సమయంలో తమ వివరాలు సమర్పించుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల పాత్రను మరోసారి గుర్తు చేస్తూ అన్ని పోలింగ్ స్టేషన్‌లకు బీఎల్ఏల నియామకాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో సమర్థవంతం పాల్గొని సమన్వయాన్ని బలోపేతం చేసి, ఫిర్యాదులను తగ్గించి, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితా నుంచి తప్పిపోకుండా చేయడంలో సహాయపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు సీఈఓ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ సీఆర్ఓ హరిసింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## హెడ్‌మాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: హెడ్‌మాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను ఆయన గురువారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. సంఘం నాయకులు తమ సమస్యలను వివరించగా.. సీఎం సలహాదారులు సానుకూలంగా స్పందించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలో అప్‌గ్రేడ్ అయిన 270 ఉన్నత పాఠశాలలకు నూతనంగా ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేస్తామని, అలాగే ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను త్వరితగతిన భర్తీ చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.నజీముద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాట్రగడ్డ చంద్రశేఖర్, కోశాధికారి పి.వెంకటేష్, నాయకులు చక్రారెడ్డి, కృష్ణప్రియ, వివిధ జిల్లాల నుంచి ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో స్కాం క్యాలెండర్




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలుండొచ్చనీ, కానీ ముఖ్యమంత్రి హోదాలో ఉండి రేవంత్‌రెడ్డి వాడుతున్న భాష సభ్య సమాజం అసహ్యించుకునేలా ఉందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆయన ప్రవర్తన తెలంగాణ సంస్కృతికే మాయని మచ్చ అని విమర్శించారు. చరిత్రలో ఆయనొక వికృత మనస్తత్వం కలిగిన బూతుల సీఎంగానే మిగిలిపోతారని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలు కాపాడాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తే ఇలా చిల్లర మాటలు మాట్లాడటం దారుణమని చెప్పారు.

రేవంత్‌రెడ్డి వాడుతున్న వికృత భాష తెలంగాణ ప్రతిష్టను దిగజార్చేలా ఉందని అన్నారు. దీనిపై తెలంగాణ మేధావులు, బుద్ధిజీవులు మౌనం వహించడం రాష్ట్రానికి ప్రమాదకరమని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్‌రెడ్డి నెలకు ఒక స్కామ్‌తో స్కాం క్యాలెండర్‌ను అమలు చేస్తున్నారని విమర్శించారు. జనవరిలో పౌరసరఫరాల కుంభకోణం, ఫిబ్రవరిలో ఎన్టీపీసీ ఫ్లైయాష్ స్కాం, మార్చిలో ఇసుక కుంభకోణం, ఏప్రిల్‌లో ఆర్టీసీ స్కాం, మేలో అమృత్ టెండర్ల కుంభకోణం, జూన్‌లో ఫోర్త్‌సిటీ స్కాం, జులైలో లగచర్ల, హెచ్‌సీయూ భూకుంభకోణం, ఆగస్టులో పీజీ మెడికల్ సీట్ల స్కాం, సెప్టెంబర్‌లో హిల్ట్ కుంభకోణం, అక్టోబర్‌లో విద్యుత్‌స్కాం, నవంబర్‌లో సింగరేణి కుంభకోణం, డిసెంబర్‌లో కేఎల్ఎస్ఆర్ స్కాం జరిగాయని వివరించారు. పాలన గాలికొదిలి, జేబులు నింపుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు.

రెండున్నరేండ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేక, తన అసమర్థతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్‌రెడ్డి వికృత భాషను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఆయన కుర్చీని కాపాడుకోవడానికి బీజేపీతో రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై కేంద్రం విచారణ జరిపించడం లేదన్నారు. రుణమాఫీ, రైతుబంధు, వడ్లకు బోనస్ ఎగ్గొట్టి రైతులను నట్టేట ముంచారని అన్నారు. 24 గంటల కరెంటును 12 గంటలకు కుదించారని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన జాతిపిత కేసీఆర్‌ను చూసి ఓర్వలేక రేవంత్‌రెడ్డి విషం కక్కుతున్నారని అన్నారు. బీజేపీ జాతీయ నాయకులు వచ్చి ఆర్ఆర్ టాక్స్ అని అవినీతి గురించి మాట్లాడతారు తప్ప, ఎలాంటి విచారణ చేయడం లేదన్నారు. ఇది కాంగ్రెస్-బీజేపీల చీకటి ఒప్పందానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు.


## మున్సిపల్ ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉండాలి---

జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాజార్షి షా





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల విధుల్లో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం అలసత్వం వహించినా సహించబోమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజార్షి షా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ మున్సిపాలిటీకి జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో గురువారం జడ్పీ కాన్ఫరెన్స్ హాల్‌లో మైక్రో అబ్జర్వర్లు, జోనల్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లు, జోనల్ అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో తలెత్తే సమస్యలను తక్షణమే పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల పరిశీలకులు హనుమంతు నాయక్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ నివేదికలు అందజేయాలని సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్ ఎన్నికల నియమావళి, ఈవీఎంల నిర్వహణ, పోలింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జి. రాజు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు..బరిలో మహిళలే అధికం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది. ఈ నెల 11న జరగనున్న ఏడు నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో మహిళలే అధికంగా (50.27 శాతం) ఉన్నారు. కరీంనగర్‌లో అత్యధికంగా 398 మంది, ఆదిలాబాద్‌లో 314 మంది పోటీపడుతుండగా, కొడంగల్‌లో అత్యల్పంగా 34 మంది ఉన్నారు. అధికార కాంగ్రెస్ 98.3 శాతం స్థానాల్లో పోటీ చేస్తోంది. అభ్యర్థుల్లో 1,291 మంది నిరక్షరాస్యులు కావడం గమనార్హం.

# ఆపిల్ గుర్తుకు,ఎయిర్ కండిషన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.







జగిత్యాల అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 05: పట్టణంలోని 33వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నీలం లత పెద్దలు ఆపిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు,పట్టణంలోని 2వ వార్డు 10వ వార్డు 11వ వార్డు 14వ వార్డు 16వ వార్డు 27వ వార్డు 38వ వార్డు లలో ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు,కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడి గుర్తు ఎత్తుకుపోయారు అందుకే ఆపిల్ , ఎయిర్ కండిషనర్ గుర్తులు పట్టుకొని వచ్చాం40సంవత్సరాలునుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తే ఇవ్వాళ అన్యాయం జరిగింది అన్నారు. మీరే న్యాయం చేయాలి మీరే ఆదరించాలి అన్నారు 40 సంవత్సరాలు జండా మోసిన వారికి కాకుండా వేరే పార్టీ వారికి ఇచ్చారు దొర దగ్గరకు పోలె అని. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేశారు మా గుర్తు ఎత్తుకు పోయారు అందుకే నీలం లత పెద్దలు ఆపిల్ గుర్తుకు మరియు బొల్లి శేఖర్ ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు 33 వ వార్డులో ఏ అభివృద్ధి పని అయిన నేను చేసిన దగ్గులమ్మ గుడికి స్థలం ఇచ్చి గుడి కట్టాం స్థలం లేకపోతే స్థలం సేకరించిబడి కట్టాం హై స్కూల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించాను అని అన్నారు ముదిరాజ్ ఆడబిడ్డ లక్ష్మిని కౌన్సిలర్ చేస్తే ఒకటే చెప్పింది అంగడి చిట్టి రద్దు జగిత్యాల పట్టణంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా జగిత్యాల పట్టణంలో అంగడి చిట్టి రద్దు చేశాను పండ్లు కాయగూరలు అమ్ముకునేవారు ఎవరు కూడా అంగడి చిట్టి కట్టడం లేదు జగిత్యాల పట్టణంలో ఏ పని అయిన జీవన్ రెడ్డి చేసిందే ఈ దొర వచ్చి చేసింది ఏమిటి ఏ హోదాలో ఉన్న 40 సంవత్సరాల నుండి జగిత్యాల పట్టణంలో మీతో ఉన్న కానీ ఏనాడు ఊరు విడిచి పోలేదు అని గుర్తు చేశారు,రేపు కూడా ఏ హోదాలో ఉన్న మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు,నేను బలపరిచిన నీలం లత పెద్దలు ఆపిల్ గుర్తుకు మరియు బొల్లి శేఖర్ ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు,

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్

## నిర్మల్ మున్సిపల్ చైర్మన్గా బిఆర్ఎస్ నాయకుడే, బోత్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 5 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ బోత్ ఎమ్మెల్యే రాథోడ్ అనిల్ జాదవ్, బిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ రామ్ కిషన్ రెడ్డి, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల ను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డులలో ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అభివృద్ధి పలాలను అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషిచేసిన మన జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలంటే మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం రావడానికి బాటలు వేసుకోవాలని ఇక్కడున్న బిజెపి ఎమ్మెల్యే నిర్మల్ అభివృద్ధికి అడ్డుపడుతూ మంత్లీ ఎమ్మెల్యేగా మిగిలి పోయాడని ఎమ్మెల్యేల ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే ఇప్పుడు ఏ విధంగా బాధపడుతున్నామో అంతకంటే ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని ప్రజలు ఆలోచించి తెలంగాణ తెచ్చిన పార్టీ బీఆర్ఎస్కు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాము ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీ ఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో నిర్మల్ జిల్లా ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి తో పాల్గొన్న ఎమ్మెల్యే రాథోడ్ అనిల్ జాదవ్

# కాంగ్రెస్ అభ్యర్థులను మద్దతు గెలిపించాలని బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రచారం..



కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను ఓటు వేయాలని ప్రజలకు తెలియజేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఓటు వేయాలని తెలియజేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 41 వ వార్డు (సాయినగర్, టీచర్స్ కాలనీ), 40 వ వార్డు (దస్నాపూర్), వార్డు 10 (రామ్ నగర్) వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్ధతుగా గడప గడప కు కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఇంటింటికి తిరుగుతూ వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కావాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేసారు.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 లకు గ్యాస్ సిలిండర్ ,రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటివెన్నో అందిస్తుందన్నారు. ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిన వ్యక్తులను గెలిపించాలని ప్రజలను ఆయన కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో నర్సాపూర్ జి బిజెపి నాయకులు ...



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంలోఎమ్మెల్యే తో నర్సాపూర్ జి బిజెపి నాయకులు







ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 5 అమృత్ తెలంగాణ నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో నర్సాపూర్ జి బిజెపి నాయకులు బిజెపి కౌన్సిలర్ల గెలుపు కొరకు ప్రచారంలో దూసుకుపోతున్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు 31 వార్డులో ప్రచారం నిర్వహిస్తూ కౌన్సిలర్ గెలుపు కొరకు కృషి చేస్తున్నారు ఎన్నికల ప్రచారంలో నర్సాపూర్ జి బిజెపి మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్, దత్తురాం, మాజీ ఎంపిటిసి విజయ్, మాజీ ఉపసర్పంచ్ సుధాకర్, మిట్టపల్లి రాజేందర్, పాల్గొన్నారు

# లింగట్ల గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించిన ఆడే గజేందర్



కబడ్డీ ఆడుతున్న ఆడే గజేందర్ దృశ్యం



టాస్ వేసి ఆటను ప్రారంభిస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఆడే గజేందర్ మాట్లాడుతూ, “లింగట్ల గ్రామం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా ఆదివాసీ బిడ్డ మల్లేష్ పటేల్ ను గెలిపించింది. లింగట్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా ఎవరికీ భయపడే అవసరం లేదు, ఏ సమస్య ఉన్నా 24 గంటలు మీ కోసం నేను ఉన్నాను” అని అన్నారు నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామంలో స్థానిక సర్పంచ్ మల్లేష్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్ ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు లింగట్ల గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లేష్ పటేల్,రోల్ మమడ సర్పంచ్ తొడసం శంకర్,యాపాల్ గూడ సర్పంచ్ మండాడి క్రిష్ణ,దర్బ తండా సర్పంచ్ ఆడే సీతారాం,నక్కల్వాడ సర్పంచ్ నవీన్ కుమార్,మర్లపల్లీ ఉప సర్పంచ్ రమేష్,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్,మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అబ్రార్,సాబ్లే కైలాష్,ఆత్మ డైరెక్టర్ అందు సింగ్,ఆత్మ డైరెక్టర్ పులి సురేష్,ఇందల్ సింగ్,సుధాకర్,యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, యండి సద్దాం,సీనియర్ నాయకులు బొజ్జ సాయన్న,మహమ్మద్,సన్నీ రెడ్డి, ,

బుక రాములు,రమేష్,జాదవ్ వసంత్ రావు,సోలంకి మహిపాల్,ఈశ్వర్,గ్రామ పటేల్,నాయక్, కరోబారి తదితరులు పాల్గొన్నారు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# కరెంట్ షాక్ తో రాజేశ్వారావుపేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 5 అడవి పందుల బెడద ఎక్కువగా ఉందని రాజేశ్వరావుపేట గ్రామానికి చెందిన మృతుడు సబ్బని గణేష్ తండ్రి గంగాధర్, 36 సం.లు, ముదిరాజ్ అనున్నతను మరియు అక్కవత్తుల వినోద్ తండ్రి చిన్న గంగారం, కోట సురేష్ తండ్రి చిన్న దేవయ్య మరి కొంతమంది కలిసి అడవిపశీదుల కాపల కోసం అని తేదీ 4 .2 .2026 రోజున రాత్రి 8:30 గంటల సమయంలో వారి వారి తోట వద్దకు వెళ్లి బల్బు పెట్టుకుందామని బైరా చిన్న ఎర్రన్న వ్యవసాయ భూమిలో గల 11 కెవి ట్రాన్స్ఫార్మర్ కి అది ప్రమాదమని కరెంట్ షాక్ వస్తే మనుషులు చనిపోతారని తెలిసి కూడా వినోద్ మరియు సురేష్ లు వైర్ ని ట్రాన్స్ఫార్మర్ కి తగిలిస్తుండగా అదే సమయంలో మృతుడు సబ్బని గణేష్ ఒక కొన్నను బల్బు పెడదామని బల్బ్ హోల్డర్ ను పట్టుకోగా కరెంటు షాక్ తగలాగా మెట్పల్లి హాస్పిటల్ కి తరలిస్తుండగా మృతి చెందినట్లుగా మృతుడి భార్య సబ్బని లహరి ఫిర్యాదు మేరకు నిందితులు అక్క వత్తుల వినోద్ మరియు కోట సురేష్ అను వారిపై ఇబ్రహీంపట్నం ఎస్సై +.నవీన్ కుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.



# నా లక్ష్యం మావార్డు అభివృద్ధి. గోరుమంతుల సురేందర్.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 05: మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మెట్ పల్లి పట్టణం మూడో వార్డులో స్వతంత్ర అభ్యర్థి అంబేద్కర్ ఆలోచన విధానంతో తాను రాజకీయాలలోకి వస్తున్నానని మన వార్డు అభివృద్ధికి అంబేద్కర్ ఆలోచన విధానంతో అభివృద్ధి చేస్తానని మన పిల్లలను ఉన్నంత విద్యావంతులుగా తీర్చిదిద్దుతానని తెలియజేస్తూ ఇంటింటి ప్రచారంలో భాగంగా నాకు కేటాయించిన 5వ నెంబర్ గౌను గుర్తుకు ఓటు వేయాలని ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థి గోరుమంతుల సురేందర్, కురుమ దేవయ్య, అంకమల్ల రమేష్,సోమిడి రాజు, ఆసతి లక్ష్మి, నాగమణి,నర్సు, లక్ష్మి,శాంత,గంగు, బహుజన సభ్యులు పాల్గొన్నారు.

# హత్యా నిందితుల్ని వెంటనే శిక్షించాలి.

## -బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి.




మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 05: చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యురాలు అయిన న్యాయవాది స్వప్న ని హత్య చేసిన నిందితుల్ని వెంటనే శిక్షించాలని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి డిమాండ్ చేసారు. నిన్న జరిగిన స్వప్న హత్యపై గురువారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధుల బహిష్కరణ చేసారు. అనంతరం హత్యకి గురైన స్వప్న కి మద్దతుగా న్యాయవాదులు నినాదాలు చేసారు. న్యాయవాదులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, సాంస్కృతిక కార్యదర్శి మెడిచేల్మల సుమలత, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, బద్దం గంగాధర్, గంద్ర ప్రవీణ్ రావు, కుమారం శ్రీనివాస్, కోటగిరి వెంకట స్వామి, బోడ లక్ష్మణ్, పోలకొండ దయాకర్ వర్మ, కట్టా నర్సాగౌడ్,రాంపల్లి జగన్, జేడి సుధాకర్, గుమ్మడి రాజేశ్వర్, తలారి రాజశేఖర్, నత్తి రాజశేఖర్, హరిభూషన్, అశోక్, పురుషోత్తం ఉన్నారు.

# పేదలకు సేవ చేయడమే లక్ష్యం..



ఊరుకొండ :అమృత్ తెలంగాణ: ఆపదలో ఉన్న వారికి తమవంతు సహాయ సహకారాలు అందించి అండగా ఉంటామని.. పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా భావించి ఆదుకుంటానని ఇప్పపహాడ్ సర్పంచ్ బెక్కెరి సునీత రాజశేఖర రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన కానుగుల అంజయ్య(50) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న ఇప్పపహాడ్ గ్రామ సర్పంచ్బెక్కెరి సునీత రాజశేఖర రెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. తక్షణ సహాయం కింద 10వేల ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దుబ్బ రాములు, దుబ్బ మల్లేష్, పాపిశెట్టి ప్రవీణ్, ఎన్నం కిషోర్ రెడ్డి, నాగరాజు, రాజు, రాఘవేందర్, శివ గారు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ మునిసిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయాలి

### వార్డు నంబర్ 18, 19 లో గడపగడప కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రతీ కార్యకర్త కేసీఆర్ లా పని చేయాలి



బి ఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృశ్యం



ఎన్నికల ప్రచారం చేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ మునిసిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వార్డు నంబర్ 18 గుల్లే రాజన్న, వార్డు నంబర్ 19 కర్రోళ్ల లక్ష్మీ మద్దతుగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ మునిసిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయలని దాని కొరకు కారు గుర్తుపై ఓటు వేయాలని ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.నిర్మల్ ను జిల్లాగా చేసిన గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని గుర్తుపెట్టుకొని కారు గుర్తుపై ఓటు వేసి కేసీఆర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో వందశాతం ఓటింగే లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజార్షి షా.

### ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఓటరు అవగాహన ర్యాలీ ప్రారంభం పారదర్శకంగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, పట్టణంలో వంద శాతం ఓటింగ్ నమోదే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల అవగాహన ర్యాలీని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కలెక్టర్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, ఓల్డ్ హౌసింగ్ బోర్డు మీదుగా ఎస్టీయు భవన్ వరకు సాగింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కళాజాత బృందాలు ఆలపించిన చైతన్య గీతాలు, ఓటు ప్రాముఖ్యతను తెలిపే నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి. కలెక్టర్ స్వయంగా ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు. అనంతరం స్వీప్ (SVEEP) కార్యక్రమంలో భాగంగా ఎస్టీ భవన్‌లో ఏర్పాటు చేసిన ఓటరు అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు. ఓటర్లు ఎలాంటి ఆశలు, ప్రలోభాలకు లోనుకాకుండా, పారదర్శకంగా, నిర్భయంగా తమ ప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. అనంతరం స్వీప్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించి, ఓటు హక్కు వినియోగంపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమీషనర్ రాజు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీమ్, మెప్మా పిడి సివిఎన్ రాజు, ఏవో వర్ణ, తహసీల్దార్లు శ్రీనివాస్, వేణుగోపాల్, గోవింద్, బూత్ స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఉద్యోగులు, సాంస్కృతిక సారథి కళాకారులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# నగల చోరి కేసులో వేగవంతంగా దర్యాప్తు...

## మెట్ పల్లి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ







మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 05: మెట్ పల్లి పట్టణం చాకిరేవు వద్ద తల్లి కొడుకుల పై దాడి చేసి దాడి చేసి వన్నెల గంగు అనే మహిళా మెడలో నుండి 3 తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన కేసులో నిందితులను పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లాలోనే సంచలనం సృష్టించిన ఈ కేసులో నిందితులు ఎక్కడ కూడా ఆనవాళ్లు లేకుండా చోరీ పాల్పడిన ఈ ఘటనను సంబంధించిన ఈ కేసులో మెట్ పల్లి పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి వేగవంతంగా నిందితులను పట్టుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మెట్ పల్లి డిఎస్పీ కార్యాలయంలో మెట్ పల్లి డి.ఎస్.పి రాములు తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి అశోక్ కుమార్ కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలో గత జనవరి నెలలో వరుసగా ఆరు దొంగతనాలు జరిగినాయని రాములు తెలిపారు. ఈ వరుస ఘటనలకు సంబంధించి జిల్లా పోలీసు యంత్రాంగం సూచనల మేరకు మెట్పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్ఐలు కిరణ్ కుమార్, అనిల్, నవీన్ లతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ప్రత్యేక బృందాలు మెట్ పల్లి, నిజామాబాద్ ఇతర ప్రాంతాలు తిరిగి, సీసీటీవీ ఫుటేజ్, డాగ్ స్క్వాడ్ ఆధారంగా విచారణ కొనసాగించి నిందితులకు సంబంధించి సమాచారం సేకరించినట్లు పేర్కొన్నారు. విచారణలో భాగంగా మంగళవారం నాడు మెట్ పల్లి కొత్త బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో పండుగ రమేశ్, పల్లెపు రమేశ్ లను సీఐ, సిబ్బంది కలిసి పట్టుకున్నారని ఎస్పి తెలిపారు. వారి వద్ద నుంచి బాధితురాలు వన్నెల గంగు వద్ద దొంగలించిన 3.5 తులాల బంగారు పుస్తెల తాడు, ఒక ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుల ఇచ్చిన సమాచారం మేరకు మిగతా నిందితులు గుంజే గంగాధర్, ఒర్సు గంగమణిలను కూడా అరెస్ట్ చేయగా,గంగాధర్ వద్ద నుంచి 2 తులాల బంగారు పుస్తెలతాడు, 1 తులం బంగారు చైన్,గంగమణి వద్ద నుంచి 2 తులాల బంగారు నెక్లెస్, 18 తులాల వెండి పట్టా గొలుసులు, నేరాల్లో పాల్గొన్న గైని కిరణ్ వద్ద నుంచి 11 తులాల వెండి పట్టా గొలుసులు,పెద్దూరు మల్లేశ్వరి వద్ద నుంచి 3 తులాల వెండి బ్రేస్‌లెట్,దొంగతనపు సొత్తు కొనుగోలు చేసిన ఇందూరి రాకేష్ వద్ద నుంచి 3 తులాల బంగారు నెక్లెస్,1తులం గోల్డ్ చైన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తంగా 7 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు, 32 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. దొంగలను చాకచక్యంగా, వేగవంతంగా సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్న ఈ కేసులో మెట్ పల్లి డీఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్, ఎస్ఐలు కిరణ్ కుమార్, అనిల్, నవీన్ లను సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 05: మెట్ పల్లి: పట్టణం లోని 20 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం రోజున 20 వ వార్డులో జోరుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ప్రచారం కొనసాగింది. ప్రచారానికి నర్సింగరావు ,ఆకుల లింగరెడ్డి ప్రచారంలో పాల్గొని అధికార పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి అన్ని విధాల లబ్ది పొందాలని మధ్యతరగతి కుటుంబానికి తోడుగా నిలిచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు వారితోపాటు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాండ్ పేపర్‌పై ప్రజలకు హామీ -- 26వ వార్డులో కొత్త రాజకీయ సంప్రదాయం






మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 05: మెట్‌పల్లి మున్సిపాలిటీ 26వ వార్డులో ఎన్నికల వాతావరణం రోజురోజుకు ఆసక్తికరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో 26వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఏశమేని గణేష్ ప్రజలకు నేరుగా జవాబుదారీతనం చూపిస్తూ, బాండ్ పేపర్‌పై స్పష్టమైన హామీలతో ముందుకొచ్చారు. భారత ప్రభుత్వంజారీ చేసిన నాన్–జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై రాసి, ప్రజల ముందు ప్రకటించిన ఈ హామీ పత్రం ప్రస్తుతం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో గెలిచిన అనంతరం 26వ వార్డు అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుంటానని ఈ హామీ పత్రంలోస్పష్టంచేశారు.వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పేదల సంక్షేమంవంటి అంశాలపై క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఇచ్చిన హామీలను

అమలు చేయడంలో విఫలమైతే తానే బాధ్యత వహిస్తానని స్పష్టంగా పేర్కొనడం విశేషం.ఇలాంటి బాండ్ పేపర్ హామీలు స్థానిక రాజకీయాల్లో అరుదుగా కనిపిస్తాయని, ఇది ప్రజల పట్ల అభ్యర్థి నిబద్ధతకు నిదర్శనమని పలువురు స్థానికులుఅభిప్రాయపడుతున్నారు. మాటలకే పరిమితం కాకుండా రాతపూర్వక హామీ ఇవ్వడం ధైర్యమైన నిర్ణయం అని వార్డు వాసులు పేర్కొంటున్నారు.

# బేడ బుడగ జంగం ఐక్యత కావాలి

మిడ్జిల్ అమృత్ తెలంగాణ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అట్టడుగునా ఉన్న బేడా బుడగ జంగాలకు అందడం లేదని ఐక్యత ఉంటే సంక్షేమ పథకాలు అందుతాయని బేడ బుడగ జంగం జాతీయ అధ్యక్షులు కోడి గంటి నరసింహ, రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో బుడగ జంగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనాభా నిష్పత్తి ప్రకారంగా ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మిడ్జిల్ మండల గౌరవ అధ్యక్షులు దుద్దుకూరి రాములు, మండల అధ్యక్షుడిగా కళ్లెం స్వామి, కార్యదర్శిగా విభూది శివ ఉపాధ్యక్షులుగా కళ్లెం రామాంజనేయులు, కప్పెర బుచ్చయ్య, కోశాధికారిగా వానరాశి రాములుగా సహాయ కార్యదర్శిగా దూద్దుకూరి శ్రీనివాస్,సాంస్కృతిక కార్యదర్శిగా కప్పెర బాబులు, ప్రచార కార్యదర్శిగా కప్పెర జంగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత అధ్యక్షులు కడమంచి చెన్నయ్య, సహాయ కార్యదర్శి బయల్పాటి బన్ని, సిరిగిరి రాజశేఖర్, సిరిగిరి శివ, దుద్దుకూరి రవి యువకులు, నాయకులు పాల్గొన్నారు.



# పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్

నిర్భయంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి.
పాల్గొన్న 100 మంది పోలీసు మరియు సాయుధ సిబ్బంది.
ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ జిల్లా పోలీసుల లక్ష్యం.
అక్రమ మద్యం, డబ్బు, బహుమతులు తరలకుండా పటిష్టమైన చర్యలు.
ఆదిలాబాద్ వన్ టౌన్ నుండి మొదలై, బొక్కలగుడ, కొలిపుర, బ్రాహ్మణవాడ, శివాజీ చౌక్, గాంధీ చౌక్, కుమార్ జనతా గణేష్ వద్ద నుండి వన్ టౌన్ వద్ద ముగిసింది.
నగదు మద్యం పంపిణీ పై ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 కు సమాచారం అందించండి.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచిస్తూ, ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీసు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి ఫ్లాగ్ మార్చ్ ల నిర్వహణ జరుగుతుందని తెలిపారు, ఎన్నికల రోజు 200 మీటర్లు 100 మీటర్ల పరిధిలో గుమ్మిగుడి ఉండవద్దని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేయవద్దని, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సోషల్ మీడియా వినియోగం చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా అనుమతులు లేని ర్యాలీలను సభలను నిర్వహించరాదని, విజయోత్సవ ర్యాలీలలో టపాకాయల పేల్చవద్దని తెలిపారు. ప్రశాంతమైన ఎన్నికలకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరగడానికి ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా తెలియజేయాలని తెలిపారు. అక్రమ మద్యం, నగదు, బహుమతులు లాంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి



ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రేమ్ కుమార్, బి ప్రణయ్ కుమార్, కె స్వామి, ఎస్ఐలు అశోక్, నాగనాథ్, రమ్య, విష్ణువర్ధన్, మధు కృష్ణ, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: డా. శివరాజ్

మిడ్జిల్ :అమృత్ తెలంగాణ: సీజన్లో పశువులకు ,మేకలకు, గొర్లకు, ఆవులకు, గేదెలకు, వచ్చే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్య డాక్టర్ శివరాజ్ చెప్పారు. గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు పై గురువారం మండలంలోని ఈదులబాయ్ తాండ గ్రామపంచాయతీలో ఉచిత పశువైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ ధర్మానాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ శివరాజ్ మాట్లాడుతూ.. పశు వైద్య పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించి 94 పాడి పశువులకు చికిత్సలు, 45 దూడలకు నటల నివారణ మందులు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. రైతులు ప్రభుత్వం నుంచి వస్తున్న సస్పిడి గడ్డి విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బందికి సాల్వ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో



విజయ డైరీ ప్రెసిడెంట్ రవి నాయక్ గోపాల్ మిత్ర సూపర్వైజర్ రవి, పశువైద్య సిబ్బంది ,శ్రీనివాస్, సత్యం, గోపాల మిత్రులు యాదగిరి, నర్సింలు, మల్లేష్, వేణుగోపాల్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
ఎన్నికల వేళ మద్యం, నగదు పంపిణీకి తావులేదు
ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు
జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పూర్తి సన్నద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతా చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణలకు ఆస్కారం లేకుండా ముందస్తుగా రౌడీ షీటర్లు, పాత నేరస్తులు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, అవసరమైన చోట బైండోవర్ కేసులు నమోదు చేసి, ఆయుధాల అప్పగింత (వెపన్స్ డిపాజిట్) ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎన్నికల సమయంలో మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువుల పంపిణీ






ద్వారా ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ తరహా అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించి, అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకోవాలని అధికారులను ఆదేశించారు

పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలని, కోడ్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని పోలీస్ విభాగాలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో శాంతి భద్రతలు కాపాడాలని స్పష్టం చేశారు.

## పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖేల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

## సెకండ్ ఇన్నింగ్స్ కి రెడీ అంటున్న ముద్దుగుమ్మ..!

బెంగళూరు భామ ప్రణీత నటించిన తక్కువ సినిమాలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోకపోయినా సరే ప్రణీత అంటే ఇష్టపడే ప్రేక్షకులు కూడా ఉన్నారని చెప్పొచ్చు. కన్నడంలో పోకిరి రీమేక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ప్రణీత తెలుగులో కూడా సినిమాలు చేసింది. యువ హీరోలు తనీష్ రామ్ సినిమాల్లో నటించిన ప్రణీత సుభాష్ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో కూడా నటించి మెప్పించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే సడెన్ గా అమ్మడు పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చింది. బిజినెస్ మెన్ నితిన్ రాజ్ తో ప్రణీత పెళ్లి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ప్రణీతకి అప్పుడే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేకపోయినా నితిన్ రాజ్ పెళ్లి ప్రపోజల్ తెచ్చే సరికి ఆమె కాదనలేకపోయిందట. ఈ జూన్ లో ఒక బేబీకి కూడా జన్మనిచ్చింది ప్రణీత. ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రణీత కరోనా లాక్ డౌన్ టైం లో తన సోషల్ యాక్టివిటీస్ తో ప్రేక్షకులను అలరించింది. తనవంతు సాయంగా కొవిడ్ లాక్ డౌన్ టైం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది ప్రణీత. ఇక ఇప్పుడు ప్రణీత మళ్లీ సినిమాలు చేసేందుకు రెడీ అంటుంది. సెకండ్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ





ఒక మదర్ గా నా కర్తవ్యాన్ని పూర్తి చేశాను.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ చెప్పింది. పాపని పుట్టగానే నీ కర్తవ్యం పూర్తయిందా అంటూ ప్రణీత మీద నెటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే భర్త ఎంత బిజినెస్ మెన్ అయినా కూడా తనకంటూ ఒక జాబ్ రోల్ ఉండాలని మళ్లీ తనకు ఇంత క్రేజ్ తెచ్చిన సినిమాల పైనే ఫోకస్ చేయాలని చూస్తుంది ప్రణీత. అందుకే తన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అలరిస్తుంది. ఈమధ్యనే మళ్లీ తన హాట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది ప్రణీత.

## ఎన్టీఆరా.. మజాకా.. జపాన్ భాషలో రఫ్ఫాడించాడు..!

మెగా పవర్ స్టార్ రాంచరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో తెరకెక్కిన మూవీ 'ఆర్ఆర్ఆర్ (రౌద్రం రణం రుధిరం). మెగా నందమూరి అభిమానులతోపాటు యావత్ ఇండియన్ ప్రేక్షకులను 'ఆర్ఆర్ఆర్' మూవీ ఓ రేంజులో ఆకట్టుకుంది. విడుదలకు ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచిన రాజమౌళి అందుకు తగ్గట్టుగానే 'ఆర్ఆర్ఆర్'ను తెరకెక్కింది.'అల్లూరి'గా రాంచరణ్ కొమురంభీంగా రాంచరణ్ సీతగా అలియాభట్ బ్రిటిష్ ప్రిన్సెస్ గా ఓలివియాలు నటించారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ వెటరన్ బ్యూటీ శ్రియ శరణ్ సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పి నిర్మాతలకు కాసులవర్షం కురిపించింది. తాజాగా ఈ మూవీని జపాన్ భాషలోనూ విడుదల చేస్తున్నారు. ఈక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' బృందం జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తోంది. ఉదయం నుంచే రాంచరణ్ ఉపాసన ఎన్టీఆర్ ప్రణతి రాజమౌళి రమ తదితరులు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్ ను ఓ రేంజులో చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. కొద్దిసేపటి క్రితమే 'ఆర్ఆర్ఆర్' బృందం టోక్యో వీధుల్లో 'దోస్తీ' పాటకు సందడి చేస్తూ రోడ్డును దాటారు. ఈ వీడియోను ఎన్టీఆర్ రాంచరణ్ పోస్టు చేయగా వైరల్ అయింది. అయితే తాజాగా ఎన్టీఆర్ అభిమానులు మరో వీడియోను నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా టోక్యోలో 'ఆర్ఆర్ఆర్' టీం మీడియా ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఎన్టీఆర్ ఎవరూ ఊహించని విధంగా జపాన్ భాషలో మాట్లాడి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. జపాన్ భాషలో అభిమానులను పలుకరించడంతోపాటు వారిని ఉత్తేజపరిచాడు. సుమారు 70 సెకన్ల నిడివితో ఉన్న ఈ వీడియో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.







అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com